విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 10 సెప్టెంబర్ 2024 పేజీలు : 5 వేల : 2.00


### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు హైకోర్టు బిగ్ షాక్

## స్పీకర్‌కు ఆదేశాలు జారీ




**మన వార్త** పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బిగ్ షాకిచ్చింది. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు నాలుగు వారాల గడువు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే.. సుమోటోగా తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా, బీఆర్ఎస్ బీ-ఫామ్ మీద ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ముగ్గురిపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై వాదనలను ముగించిన హైకోర్టు సోమవారం తీర్పును వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇచ్చింది. అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానందగౌడ్‌లు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. పార్టీని ఫిరాయించినందుకు డిస్క్వాలిఫై చేయాలంటూ స్పీకర్ కార్యాలయంలో నోటీసులు ఇచ్చామని, ఇప్పటివరకు స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు.. వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసింది.

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## వరద సాయం అందించేందుకు ఏర్పాట్లు




ఖమ్మం జిల్లాలో వరద ముంపునకు గురైన బాధితులకు తక్షణ సాయం అందనున్నది. ప్రతి కుటుంబానికి రూ. 10 వేల చొప్పున ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నారు. ఖమ్మం నగరంలోని కరుణగిరి, బొక్కలగడ్డ వరద ముంపు ప్రాంతాల్లో గత సోమవారం పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటన చేశారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వేర్వేరు టీమ్స్?ను ఏర్పాటు చేసి, ముంపు ప్రాంతాల్లో హౌస్? హోల్డ్ సర్వే నిర్వహించారు.ఐదు రోజుల పాటు సర్వే, శనివారం వినాయక చవితి, తర్వాత ఆదివారం వరుసగా రెండ్రోజులు ప్రభుత్వ సెలవులు కావడంతో బాధితుల అకౌంట్లలో డబ్బులు జమ కాలేదు. వరదల కారణంగా పాక్షికంగా డ్యామేజీ అయిన ఇండ్లు, గుడిసెలకు సంబంధించిన సర్వే పూర్తయిందని, పూర్తిగా కూలిపోయిన ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి కావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 15,055 పక్కా ఇండ్లు, పశువుల కొట్టాలు డ్యామేజీ అయ్యాయని గుర్తించారు. మరో 146 గుడిసెలు దెబ్బతిన్నట్టు తేల్చారు. డ్యామేజీ అయిన పక్కా ఇండ్లకు రూ. 6,500 చొప్పున, గుడిసెలకు రూ. 8 వేల చొప్పున పరిహారం అందనున్నది. వీటన్నింటికి కలిపి రూ. 9 ,90,25,500 బాధితులకు అకౌంట్ ద్వారా ట్రాన్స్? ఫర్? చేయనున్నారు.

### శ్రీ వాసవి అభ్యుదయ సంఘం,ఉత్సవ కమిటీ

## ఆధ్వర్యంలో ఘనంగా లింగార్చన



**వేములవాడ సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని శ్రీ వాసవి అభ్యుదయ సంఘం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం మండపంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద సోమవారం రోజున ఉదయం అభిషేకం మరియు సాయంత్రం ఘనంగా లింగర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అభ్యుదయ సంఘాలు మరియు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కి వచ్చి విజయవంతం చేసినందుకు శ్రీ వాసవి అభ్యుదయ సంఘం మరియు ఉత్సవ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.




### రైలు పట్టాలపై గ్యాస్ సిలిండర్లు

## తప్పిన ప్రమాదం




**మన వార్త** రైలు పట్టాలపై గ్యాస్ సిలిండర్లు.. అది కూడా సిలిండర్లలో ఫుల్ గ్యాస్.. ఇంట్లో వాడుకునే గ్యాస్ సిలిండర్లను రైలు పట్టాలపై పెట్టారు దుర్మార్గులు.. ఈ గ్యాస్ సిలిండర్లను ముందుగానే గుర్తించిన రైలు డ్రైవర్.. వేగం తగ్గించటంతో ఘోర రైలు ప్రమాదం తప్పింది.. షాకింగ్ గా ఉన్న ఈ ఇన్సిడెంట్ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ నుంచి కాళింది ఎక్స్‌ప్రెస్ హర్యానాలోని భివానీకి వెళ్తుండగా.. కాన్పూర్‌లోని శివరాజ్‌పూర్ ప్రాంతం దగ్గర పట్టాలపై ఏదో అనుమానస్పద వస్తువులు ఉన్నట్లు లోకోమోటివ్ పైలట్ గుర్తించి వెంటనే బ్రేక్‌లు వేశాడు. అయితే రైలు ఆగిపోయే లోపై సిలిండర్‌ను ఢీకొట్టింది.దాదాపు 50 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. కానీ ఎవరికీ ఎలాంటి నష్టం జరగలేదు.ఘటనా స్థలానికి వచ్చిన యాంటీ టెర్రరిజం స్క్వాడ్ ,పోలీసులు పాడైన సిలిండర్ తో పాటు ఓ పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో దాదాపు రైలు 20 నిముషాలు ఆగిపోయింది. కేసు నమోదు చేసిన కాన్పూర్ పోలీసులు విచారణకు ఐదు బృందాలను కూడా ఏర్పాటు చేశారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాము.

## శ్రీశైలం ఆలయంలో భక్తులకు విభూదిధారణ పునఃప్రారంభం



**మన వార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం ఆలయంలో భక్తులకు విభూదిధారణను ఆలయ ఈవో పెద్దిరాజు పునఃప్రారంభించారు. ఆలయ క్యూలైన్ వద్ద ఆలయంలోనికి ప్రవేశించే భక్తులకు అధికారులు విభూదిధారణ చేస్తున్నారు.మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు విభూదిధారణ సాంప్రదాయాన్ని పునఃప్రారంభించారు. కొవిడ్ కారణంగా గతంలో విభూదిధారణను అధికారులు నిలిపివేశారు. క్యూలైన్ల వద్ద విభూతిధారణ ధరించి శ్రీస్వామి అమ్మవారిని దర్శనానికి వెళ్లాలని భక్తులకు ఈవో పెద్దిరాజు సూచించారు. శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వచ్చే భక్తులు స్వామి వారి విభూదిని పరమ పవిత్రంగా భావిస్తారు. దేవస్థానం కూడా గోమయంతో స్థానిక గోశాలలో నిష్టగా విభూదిని తయారు చేయిస్తుంది. తయారీలో శాస్త్రోక్తంగా, ప్రమాణాలు పాటిస్తున్నారు. విభూది సంపదను ప్రసాదిస్తుందని, పవిత్రతను కలిగిస్తుందని భక్తులు భావిస్తారు. విభూది పాపాలను భస్మం చేస్తుంది. దీంతో పాటు అరిష్టాలన్నింటిని తొలగిస్తుంది. సమస్త శుభాలను కలిగించడంతో పాటు సర్వసంపదలను చేకూరుస్తుంది. అటువంటి సద్గుణాలను ప్రసాదించే విభూదిని ధరించడం శుభప్రదమని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతటి సుగుణాలను, పవిత్రతను కలిగిన విభూదిని శ్రీశైల దేవస్థానం తయారు చేస్తుంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలుగు రాష్ట్రాల్లో మళ్ళీ వానలు



**మన వార్త** తెలుగు రాష్ట్రాల్లో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో మున్సిపల్ అధికారులు సిద్ధం అయ్యారు. ఏవైనా వరద సమస్యలు తలెత్తితే వెంటనే సహాయం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.అల్పపీడనం వాయువ్య పరిసర మధ్య బంగాళాఖాతంలో ప్రస్ఫుటమైన అల్పపీడన ప్రాంతంగా ఏర్పడినట్లు ఐఎండీ సంచాలకులు తెలిపారు. ఇది ఉత్తర దిశగా కదులుతూ బలపడి ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరంలోని వాయువ్య బంగాళాఖాతం వద్ద నేడు వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది.తరువాత ఇది పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ వచ్చే 3 రోజుల్లో గంగేటిక్ పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, ఝార?ండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.మరోవైపు రుతుపవన ద్రోణి ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో జోరువాన పడుతోంది.

## అనారోగ్యంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**శంకరపట్నం,సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన మబ్బు పోచయ్య(65)అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు నెలలుగా బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు.ఈ మేరకు కుటుంబ సభ్యులు లక్షలు వెచ్చించి ప్రైవేటు ఆసుపత్రిలో సర్జరీ చేయించినా నయం కాలేదు.ఆదివారం రాత్రి కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి...



**శంకరపట్నం,సెప్టెంబర్ 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ మాట్లాడుతూ.. తెలుగు భాషకు యాసకు వన్నె తెచ్చారని కొనియాడారు. తన రచనలతో సమాజాన్ని జాగృతం చేశారన్నారు. తెలుగు భాషా దినోత్సవంగా వారి జయంతిని జరుపుకుంటున్నందున పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పురపాలక లో కాళోజి జయంతి



**జహీరాబాద్, సెప్టెంబర్ 9 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో కాళోజి నారాయణ రావు జయంతి జరిపారు. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు, యాసకు కాళోజి వన్నె తెచ్చారని కొనియాడారు. తన రచనలతో సమాజాన్ని జాగృతం చేశారని, తెలుగు భాషా దినోత్సవంగా వారి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉ ందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వేములవాడ, సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ధర్మపురి శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు రాజన్న కోడె ముక్కు చెల్లించుకున్న అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు.ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు.శాసనసభ్యులు వెంట స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు అన్నారం శ్రీనివాస్, తోట రాజు, దూలం భూమేష్, రెగ్గిన్ శ్రీనివాస్, గుర్రం తిరుపతి, పోతుగంటి వెంకన్న, నక్క సాయి, మర్రిపల్లి రాజు, ఇన్నారం సాగర్, తదితరులు ఉన్నారు.

## ఫార్మా బాధిత రైతులకు మద్దతుగా ఎమ్మెల్యే ధర్నా



**జహీరాబాద్, సెప్టెంబర్ 9 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్)**: ఫార్మా కంపెనీ లతో రైతులకు అన్యాయం చెయ్యొద్దని, న్యాల్కల్ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ వల్ల మూడు గ్రామాల వాతావరణం కలుషితం అవుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు అన్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుని నిరసిస్తూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎమ్మేస్ ఛైర్మన్ శివకుమార్ లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిసిఎంఎస్ ఛైర్మన్ మాట్లాడుతూ న్యాల్కల్ మండలంలోని 2003 ఎకరాలలో ఫార్మా కంపెనీల ఏర్పాతో స్థానిక మండల ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. రైతులకు వ్యవసాయం తప్ప మరో జీవనోపాధి తెలువదని, ఉన్న ఊరును, తల్లి లాంటి భూమిని వదులుకుని ఎక్కడికి పోలేమని గ్రామస్తులు వాపోతున్నారు. ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల అక్కడ భూ కాలుష్యం, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడతాయని, భవిష్యత్తులో సాగునీటికి, తాగునీటికి కష్టాలు ఏర్పడతాయని, ఇప్పటికే బోర్ల లో నీరు కాలుష్యం అయిందని అన్నారు. ఫార్మాసిటీ కంపెనీల ఏర్పాటుతో రైతుల జీవితాలపై కోలుకోలేని దెబ్బ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యం కుటుంబాన్ని పరామర్శించిన మంద కృష్ణమాదిగ



**హసన్ పర్తి సెప్టెంబర్ 9 (మన వార్త ప్రతినిధి, కొడిపాక(శ్రీకాంత్)**:హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన సందెల మాణిక్యం అకాల మరణం చెందగా వారి కుటుంబసభ్యులను ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు.మాణిక్యం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కృష్ణమాదిగ స్వయంగా మాణిక్యం భౌతికకాయం పాడెను మోశారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, మంద ఇద్దయ్య మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి మాదిగ,ఎం ఆర్ పి ఎస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాల, దేశాయిపెట లొ సియం సహాయ నిధుల చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట సెప్టెంబర్ 9 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట (మం) లొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ అద్వార్యంలొ,నర్మాల గ్రామ నివానుడైన ఓరుగంటి సాత్విక్ 16000రపాయలు,దేశాయి పెట్ గ్రామానికి చెందిన కుడెల్లి నర్సింలు 27500 రుపాయల సియం సహాయ నిధుల నుండి చెక్కులను వారికి అందచేయడం జరిగింది, ఇ సందర్భంగా లబ్దిదారులు,కాంగ్రెస్ పార్టీకి సియం నిధులకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఇ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యాంతొ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి అలాంటి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది, గతం లో ఆరోగ్యశ్రీ రెండు లక్షలు ఉండగా వాటిని పది లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ ని పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటు, సియం ఆర్ ఎఫ్ నిధులకు సహకరించిన, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఉద్యమ నేత కెకె మహెందర్ రెడ్డి మంత్రిగారు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు తెలంగాణ ముద్దు బిడ్డ రాష్ట్ర అభివృద్ధి దాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డ్లి కు, ప్రత్యేక ధన్యవాదములు, తెలియజెసారు,ఇ కారిక్రమంలో హమీద్ తో పాటు పార్టీ సోషల్ మీడియా శంకర్,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు మరియు కుడెల్లి లక్ష్మణ్ లు పార్టీ నాయకులు మహేందర్ శాస్త్రవేణి బాలన్న లచ్చన్న జలగం దేవయ్య ప్రభాకర్ రావర్తి అరుణ్ దేవయ్య తోక శ్రీనివాస్ లు మరియు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు,

# ఉద్యోగ భద్రత కల్పించాలి...

**-విత్తన కంపెనీ ఉద్యోగుల డిమాండ్..**



**శంకరపట్నం,సెప్టెంబర్ 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఉద్యోగ భద్రత కల్పించాలని విత్తన కంపెనీలలో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణకే తలమానికం విత్తన ఉత్పత్తి పరంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కొన్ని వందల సీడ్ కంపెనీలు ఇక్కడ వ్యాపారం చేస్తున్నాయి. కంపెనీ తరఫున స్థానిక నిరుద్యోగ యువకులను సూపర్వైజర్లుగా నియమిస్తున్నారు.రైతులకు కంపెనీలకు మధ్య విత్తనం దిగుబడితో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులకు సూచనలు చేయడంలో సూపర్వైజర్ల పాత్ర కీలకం. నిత్యం ద్విచక్ర వాహనాల మీద ఎండనకా వాననకా చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలు వెల్లదిస్తున్నారు సూపర్వైజర్లు. జాయిన్ అయ్యేటప్పుడు రెగ్యులర్ గా ఉపాధి కల్పిస్తామని నమ్మబలకి రబీ సీజన్లో సర్వం వాడుకుని వర్షాకాలంలో ఉపాధినివ్వకుండా పక్కకు పెడుతున్నాయి సీడ్ కంపెనీలు. దీంతో చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్డు ప్రమాదాలలో చాలామంది మరణించారు. ఇటీవల కాలంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన ఉద్ధమారి తిరుపతి ఓ ప్రైవేట్ సీడ్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కంపెనీ నుండి ఎటువంటి ఆర్థిక సాయం అందించకపోవడంతో వివిధ సీడ్స్ కంపెనీలలో పని చేసే ఉద్యోగులు,ఆర్గనైజర్స్ అందరూ కలిసి మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా చందాల రూపంలో వసూలు చేసి మృతుడి కుటుంబానికి రూ.4 లక్షల 45 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి అదనంగా ఖర్చుల నిమిత్తం రూ.30 వేల నగదును బాధిత కుటుంబానికి అందజేసి ఉదారతను చాటుకున్నారు.ఇదే మాదిరిగా వీణవంక, హుజురాబాద్ మండలాల్లో రోడ్డు ప్రమాదాల్లో మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయి.విత్తన వ్యాపారం పేరిట కోట్లకు పడగలెత్తే విత్తన కంపెనీలు కనీసం ఉద్యోగులకు ఇన్సూరెన్స్ ఇతరత్ర అలవెన్సు అందించడంలో విఫలం చెందాయి.రెండు మూడు కంపెనీలు మినహా చాలా విత్తన కంపెనీలు కింది స్థాయి ఉద్యోగులను పట్టించుకోవడం లేదని విమర్శలు గుప్పిస్తున్నాయి.

## వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారి దేవాలయ విస్తరణ పనులకు శ్రీకారం



**వేములవాడ, సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయ విస్తరణకు శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వాముల వారి ఆజ్ఞను కోరిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి శ్రీనివాసులు,ఆలయ అధికారులు బృందం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శృంగేరి వెళ్లిన ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి శ్రీనివాస్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారుల, అర్చకుల బృందం,రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం, దక్షిణ కాశీగా పేరుగాంచిన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, ఆలయ విస్తరణ పనులను ప్రారంభించడానికి శృంగేరి పీఠం వారి అనుమతులకై సిఎం ఆదేశాల మేరకు, శృంగేరి పీఠం సందర్శించారు. రెండు నెలల క్రితం ప్రభుత్వ విప్ శృంగేరి పీఠన్ని సందర్శించి ఆలయ విస్తరణ పై చర్చించినపుడు ఆలయా నమూనా తో రావాలని శృంగేరి పీఠాధిపతి తెలుపగా ప్రభుత్వ విప్ బృందం శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారికి,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిసి వారికి ఆలయ విస్తారణ నమూనాలను చూపెట్టి వారి సూచనలు సలహాల అనుగుణంగా ఆగమ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపట్టడం కోసం ఆజ్ఞను కోరారు.శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారు పలు సందేహాలకు తగు సూచనలు సలహాలను ఇస్తూ, శుభమని తెలియజేస్తూ ఆలయ విస్తరణకు ముందుకు వెళ్లాలని మౌఖికంగా ఆదేశాలించారు.. త్వరలోనే శ్రీశ్రీశ్రీ జగద్గురులు శ్రీ రాజరాజశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ఇతరత్ర అభివృద్ధి పనులకు అక్కడికక్కడే తగు సూచనలు సలహాలు ఇస్తానని పేర్కొన్నారు.శృంగేరి శ్రీశ్రీశ్రీ జగద్గురులు భారతి తీర్థ స్వామి వారిని శ్రీ రాజరాజశ్వర వారి ఆలయానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలు



**గంభీరావుపేటసెప్టెంబర్,9మన వార్త ప్రతినిధి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట ప్రిన్సిపల్ డాక్టర్. విజయలక్ష్మి అధ్యక్షతన ఈరోజు ప్రజా కవి కాలోజి నారాయణరావు జయంతి వేడుకలను తెలంగాణ భాష మాండలిక దినోత్సవం సందర్భంగా, జాతీయ సేవా పథకం, చరిత్ర విభాగం, మరియు తెలుగు విభాగాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ పి ఓ పాక ధర్మపురి, చరిత్ర అధ్యాపకులుశ్రీ ప్రభాకర్,తెలుగు అధ్యాపకురాలు కుమారి. భార్గవి సౌజన్యంతోఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు సేవలు యావత్తు తెలంగాణ ప్రజలకు చిరస్మరణీయమని, అందుకని అతని సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం కాళోజి నారాయణరావు పేరు మీద అవార్డులను ఇవ్వడం జరిగింది. అంతేకాదు అతని పేరు మీద కాకతీయ మెడికల్ కాలేజీని కాలోజి నారాయణ మెడికల్ కాలేజీ గా నామకరణ చేశారని తెలిపారు.చరిత్ర అధ్యాపకులు శ్రీ.ప్రభాకర్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు యొక్క జీవిత చరిత్రను ఉద్యమ ఘట్టాలను, భాష మాండలికంలో ఉన్న వ్యత్యాసాలను తెలియజేస్తూ “నా గొడవ” అనే నవల ద్వారా తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచి తెలంగాణ సాధనలో తన వంతు పాత్ర నిర్వహించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు గారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీ ఆంజనేయులు టి ఎస్ కే సి కన్వీనర్ డాక్టర్.శ్రావణ్ కుమార్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ శ్రీమతి వి వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, తదితర అధ్యాపకులు అధ్యాప కేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య వినాయక మండపం వద్ద సహస్ర దీపాలంకరణ



**వేములవాడ సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పరచినటువంటి వినాయకుని మండపం వద్ద సోమవారం రోజున వినాయకునికి ఉదయం పెరుగుతో అభిషేకం నిర్వహించి మరియు సాయంకాలం నా సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు మరియు పట్టణ పుర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు పట్టణ అనుసంధానమైన అన్ని అభ్యుదయ సంఘాలు సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## చందుర్తి మండల కేంద్రంలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**చందుర్తి సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** చందుర్తి మండల కేంద్రంలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల కేంద్రంలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని, విఘ్నాలు బాపె వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా వుండాలని యూత్ సభ్యుల తరపున, గ్రామం తరపున వారు ఏకదంతున్ని వేడుకున్నారు.గ్రామంలో మండపాల వద్ద ఎలాంటి గొడవలు తలెత్తకుండా వుండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తిప్పని సతీష్, సాయి,సతీష్ ,సిరి ,శ్రీనివాస్, వేణు,నవీన్ ల్,తిరుపతి,రాహుల్ ,కృష్ణ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షా గణపతికి పూజలు నిర్వహించిన జోగులాంబ జోన్ 7



**మహబూబ్ నగర్ .సెప్టెంబర్.09. (మన వార్తా ప్రతినిధి )**జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలీసు సురక్షా వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు జోగులాంబ జోన్-7 **DIG** ఎల్. ఏస్.చౌహన్, ఐపీఎస్ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.పూజా కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, రమణా రెడ్డి, వర్టికల్ %ఇన్చా% సుదర్శన్, లు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా గజ్వేల్ చేగుంట రోడ్డు



**గజ్వేల్ సెప్టెంబర్ 9(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడ్డ రోడ్డు గజ్వేల్ నుండి చేగుంట వెళ్లే రోడ్డు ధర్మారెడ్డి పల్లి రైల్వే గేట్ బ్రిడ్జి వద్ద రోడ్డుపై ఐరన్ స్టీల్ రాడ్స్ బయటకు రావడంతో రోడ్డుపై వాహనదారులకు ప్రమాద భరితంగా మారాయి అధికారులు వెంటనే ఈ రోడ్డు మరమ్మతు చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు 5000 విరాళం



**వేములవాడ సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని కొనా యిపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బచ్చు వంశీకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు 5000 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల సదానందం అవోపా అధ్యక్షులు వంగళ మహేశ్ లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాశెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్స్ గడ్డం మీది లావణ్య శ్రీనివాస్, మారం కుమార్, సిరిగిరి చందు, మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాణాల సదానందం, రేగుల ప్రసాద్, మొగిలి లక్ష్మణ్, రేగుల శ్రీనివాస్, ఎం నీరజ, ఎస్ రామస్వామి, వంగళ మహేశ్, ఏ. కవితా రాణి, పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్ గా పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ గా డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం హుజరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నానని కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇన్చార్జి సూపర్డెంట్ గా బాధ్యతలు చేపట్టారు.ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మేము మా సిబ్బంది పని చేస్తామని,దానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## విద్యార్థుల అభివృద్ధి, లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం

**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,09(మన వార్త)**

ఈరోజు 129 - సూరారం డివిజన్ లోని నార్త్ సిటీ హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపబడిన ఉపాధ్యాయులను సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక విద్యార్థి అభివృద్ధి, లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తే అదే మనము గురువులకు ఇచ్చే గురుదక్షిణ అవుతుందన్నారు. అనంతరం హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నిర్వాహకులు శాలువా, మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నార్త్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్, ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకు మళ్ళీ వరద ప్రవాహం బుడమేరుకు మళ్లీ పొంచి ఉన్న ముప్పు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి )** విజయవాడ: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు విజయవాడను అతలాకుతలం చేశాయి. ఇప్పటికీ విజయవాడ నగరంలో జలదిగ్బంధం లోనే ఉంది. ఈ నేపథ్యంలో మరోసారి విజయవాడకు వరద ముప్పు పొంచి ఉంది. బుడమేరు పరివాహక ప్రాంతాలకు కృష్ణా ఇరిగేషన్ సర్కిల్ అధికారులు అదివారం అర్ధరాత్రి హై అలర్ట్ హెచ్చరికలను జారీ చేశారు. దీంతో సోమవారం తెల్లవారు జాము నుంచి పోలీసులు , రెవిన్యూ అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.కాగా ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో బుడమేరుకు వరద నీరు వచ్చి చేరుతోంది. పరీవాహక ప్రాంతంలో నిరంతరంగా, భారీ వర్షాలు కురుస్తుండటంతో క్యాచ్ మెంట్ ఏరియాలో భారీ వర్షపాతం అంచనా వేశారు. బుడమేరకు ఎప్పుడైనా భారీ, ఆకస్మిక వరదలు వచ్చే ఛాన్స్ ఉందని ఇరిగేషన్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం వెలగలేరు రెగ్యులేటర్ 2.7 అడుగుల ఎత్తులో నీళ్లు ఉన్నాయి. బుడమేరు డైవర్షన్ ఛానెల్ కు గండ్లు పడటం, వరద ముంపు ముంచెత్తడం వంటి ఘటనల నేపథ్యంలో మరోసారి వరద వస్తుందని అంచనా వేస్తున్నారు. బుడమేరు ప్రవాహాన్ని దిగువకు విడుదల చేయాల్సి రావడంతో ముందే అలర్ట్ చేశారు. బుడమేరు ప్రవాహం 7 అడుగుల ఎత్తుకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు

## విధి నిర్వహణలో సామాన్య వ్యక్తిగా మారిన మందమర్రి ఎస్సై రాజశేఖర్



**మంచిర్యాల్ ఆగస్ట్ 09 ( మన వార్త ప్రతినిధి)** మందమర్రి పట్టణం రామకృష్ణాపూర్ వెళ్లే దారిలో శ్రీ మంజునాథ గార్డెన్స్ దాటిన తర్వాత మూల మలుపు దారి మైసమ్మ ఆలయ సంరక్షకుడు గాదే శ్రీనివాస్ పక్కనే ఉన్న వాగులో పడి చనిపోవడం జరిగింది. గాదె శ్రీనివాస్ వ్యక్తి శవాన్ని మందమర్రి ఎస్సై రాజశేఖర్ . తను ఒక ఎస్సై ఆదేశిస్తే ఏ పనైనా జరుగుతుంది. ఒక్క సైగ చేస్తే ఎవరైనా మాట వినాల్సిందే. కానీ మందమర్రి ఎస్సై అలా ఆలోచించలేదు. మంచికి మానవత్వానికి మారు పేరుగా అందరి ప్రశంసలు అందుకుంటున్న మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఒక సామాన్య వ్యక్తిగా ఒక కూలీగా మారి వాగు నుండి శవాన్ని బయటికి తీయడం ప్రశంసనీయం.పది మందికి ఆదర్శప్రాయంగా నిలిచిన మందమరి ఎస్సై రాజశేఖర్ విధి నిర్వహణలో తన కర్తవ్యం అభినందనీయం.

## సేవకు అంగవైకల్యం అడ్డు కాదని నిరూపించిన యువకుడు...



**-జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న ఓదెల నరేష్...**

**-నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఓదెల నరేష్...**

**వేములవాడ సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబనికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్. నరేష్ అంగవైకల్యం ఉన్నప్పటికీ పట్టుదలతో డిగ్రీ,ఐటిఐ వరకు చదువుకున్నాడు .ఉద్యోగం కోసం నానా ఇబ్బందులు,నానా అవస్థలకు గురయ్యాడు. 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు. అయినా సమాజానికి తన వంతు సాయం చేయాలనే ఉద్దేశంతో 2016 నుండి అనేక రాకల సేవ కార్యక్రమలు చేస్తున్నాడు. కళ్ళు లేని వాళ్లకు, చేతులు లేని వాళ్లకు,మూగ వాళ్లకు, చెవిటి వాళ్లకు,మతి స్థిమితం లేని వాళ్లకు తన వంతు సాయం చేస్తూ రకరకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు.వారి తల్లిదండ్రులు పనిచేయని స్థితిలో ఉన్నా గాని తను కూలి పని చేసుకుంటూ వచ్చిన కొంత డబ్బుతో ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్నాడు. ఈ సేవ కార్యక్రమాలను గుర్తించి కళ సుబ్బారావు కళావేదిక శ్రీ త్యాగరాజ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకున్నారు.వికలాంగుడు ఓదెల నరేష్ రానున్న రోజులలో మారెన్నో అవార్డులు పొందాలని స్థానిక ప్రజలు, ప్రముఖులు అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద అన్నదానం



**-ముఖ్యఅతిథిగా హాజరైన చల్మెడ....**

**వేములవాడ సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** గత 17 సంవత్సరాలుగా నిర్విరామంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణనాథుని ప్రతిష్టించి నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచి ఘనంగా నిమజ్జనం చేస్తూ వస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.ఇందులో భాగంగానే సోమవారం పార్టీ సీనియర్ నాయకులు వాసాల శ్రీనివాస్ అన్నదానం చేయగా, ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో గణనాథుని ప్రతిష్టించి నవరాత్రులు పూజ చేస్తున్న పార్టీ నాయకులను ఆయన అభినందించారు. అనంతరం నిరుపేదలకు ఆయన చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రసాద్ రావు, నరాల దేవేందర్,నీలం శేఖర్, ముద్రకోల వెంకటేశం,ప్రేమ్ చారీ, కమలాకర్ రెడ్డి, మైలారం రాము,పర్వేజ్, అంజాద్ పాషా, కృపాల్,లిక్కడి మహేందర్,రవిచంద్ర గౌడ్,నీరటి మల్లేశం, దేవరాజు,చెన్నమనేని స్వయం ప్రభ, చీటీ సంధ్య రాణి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి




**గజ్వేల్ సెప్టెంబర్ 9(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో సోమవారం ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించిన గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ గురించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అభయ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ముందుగా ప్రజ్ఞాపూర్ చౌరస్తా లో ఉన్న ఆటో డ్రైవర్లకు, మరియు గజ్వేల్ పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. త్వరలో గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ఆటో డ్రైవర్లకు అభయ యాప్ ఉన్న స్టిక్కర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా తన వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మరియు ఆటోలో పెద్దపెద్ద బాక్సులు పెట్టుకొని పాటలు పెట్టుకుంటూ ఇతరులకు ఇబ్బంది కలిగించ వద్దని సూచించారు. క్రమశిక్షణ గల డ్రైవర్ గా ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడి గమ్యస్థానాలకు చేర్చడం ముఖ్యమని తెలిపారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకట్రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి ప్రెసిడెంట్ కు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకుడు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ గా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకట ద్వారా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్. బడుగు బలహీన వర్గాల నాయకుడు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన మహేష్ గౌడ్ నియమాకం కావడం చాలా ఆనందకరమైన విషయం, వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, అదేవిధంగా నియామకం చేసిన సోనియా గాంధీకి రాహుల్ గాంధీ కి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పోషన్ మా ప్రోగ్రాం లో తల్లులకు అవగాహన



**జహీరాబాద్, సెప్టెంబర్ 9 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ఐసిడియస్ ప్రాజెక్ట్ లో భాగంగా జహీరాబాద్ పట్టణంలో పోషన్ మా ప్రోగ్రామ్ నిర్వహించారు. సెక్టార్ లెవెల్ ప్రోగ్రామ్ ను పట్టణంలోని బాగారెడ్డి పల్లి 2వ సెంటర్ లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఇంచార్జి సిడిపిఓ టి అంజమ్మ, సూపర్ వైజర్స్ విజయలక్ష్మి, నీరజ గ్రేస్, రాధమ్మ, మరియు పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ గారు పవన్ కుమార్, సెక్టార్ లోని టీచర్స్ మరియు తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోషన్ మా ప్రోగ్రామ్ ను ఉద్దేశించి తల్లులకు అవగాహన కల్పించి, శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు పూజలందుకున్న వినాయకుడు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డ్ లో శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకున్ని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు కృషిచేస్తాం



**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,09,(మన వార్త)** ఈరోజు 130 – సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాదు, మేనేజింగ్ ట్రస్ట్ కె. రఘురామన్ గార్ల సహాయ సహకారాలతో సుమారు 2.00 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన "మండల ప్రాథమిక పాఠశాల" ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ చదువుతోనే మనలోని అజ్ఞానం తొలగినపుడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, ఎంఈవో హరిశ్చంద్ర, హెడ్ మాస్టర్ కృపాకర్, ఎంఆర్పి రమేష్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గా రావు, కస్తూరి బాల్ రాజ్, రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ గుప్తా, కోశాధికారి గోవింద్, పాస్టర్ సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్, సీడీ రాజు, బాబు, షేక్ రాజు, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమమే ఊపిరిగా బతికిన మహామనిషి కాళోజీ



**హన్మకొండ సెప్టెంబర్ 9(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** ఘన నివాళి అర్పించిన కుడా చైర్మన్ తెలంగాణ సాధనలో, ప్రగతిలో కాళోజి స్ఫూర్తి ఇమిడి ఉందన్న కుడా చైర్మన్ ఈరోజు ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జయంతి సందర్భంగా వరంగల్ కుడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు హనుమకొండ కలెక్టర్ ప్రవీణ్య గారితో కలిసి నక్కలగుట్ట లోని కాళోజీ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని చెప్పారు. తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని తెలిపారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజీ రచనలతోనే యువతను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించాయని, తన రచనల ద్వారా పెత్తం దారీ వ్యవస్థ అన్యాయాలను అరికాట్టయి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం కలెక్టర్ ప్రావీణ్య, సమీషినర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన యూట్యూబ్ జర్నలిస్టులు



**మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 9 మన వార్త ప్రతినిధి అంతోని** : ఆ ట్యూబ్ ఈ ట్యూబ్ అంటూ యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను యూట్యూబ్ జర్నలిస్టులు ఖండించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక పరిధిలో సూరారం లో యూ ట్యూబ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని శాటిలైట్ చానల్ లు సైతం సోషల్ మీడియా కేంద్రంగా పని చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమని అన్నారు. ప్రముఖ ఛానెల్స్ లో పనిచేసిన జర్నలిస్టులే చాలా వరకు ఆయా యాజమాన్యాలతో ఇముడలేక స్వంతంగా యూట్యూబ్ ఛానెల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు క్షణాల్లో సమాచారం అందించడంలో యూట్యూబ్ ఛానల్ లు ముందున్నాయని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. యూ ట్యూబ్ చానెల్ నిర్వాహకులు, జర్నలిస్టులు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా పనిచేసుకుంటూ వెళ్తున్నారని, ఒకవేళ ముఖ్యమంత్రి విధివిధానాలు రూపొందిస్తే యూట్యూబ్ జర్నలిస్టులకు మరింత మేలు చేసిన వారౌతారని వారు అన్నారు. గత ప్రభుత్వం కూలడానికి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడటానికి సోషల్ మీడియా పాత్ర ఎంతకీలకమో ప్రతి ఒక్కరికి తెలుసని వారున్నారు. శాటిలైట్ ఛానల్స్ మించి యూట్యూబ్ ఛానల్ లు అత్యధిక ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాయని అన్నారు.

## విద్యార్థుల అభివృద్ధి లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం



**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,09,(మన వార్త)** ఈరోజు 129 – సూరారం డివిజన్ లోని నార్త్ సిటీ హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపబడిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక విద్యార్థి అభివృద్ధి, లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తే అదే మనము గురువులకు ఇచ్చే గురుదక్షిణ అవుతుందన్నారు. అనంతరం హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నిర్వాహకులు శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నార్త్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్, ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగభూపాలెం ప్రాజెక్టు పరిశీలించిన్న రైతు సంఘం నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 9 (మన వార్తా ప్రతినిధి)** గత కొద్దిరోజులుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా సింగభూపాలెం ప్రాజెక్టు ఆనకట్ట కుంగి న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖ అధికారులకు డిమాండ్ చేసి మరియు పంట పొలాలను పరిశీలించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ తాళ్లూరు పాపారావు గారు మరియు %జూ×% మండల కార్యదర్శి భూక్యా దస్రు గారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు మరియు సుజాతనగర్ మండల సిపిఐ పార్టీ సంయుక్త కార్యదర్శి కుమారి విరహంమంతరావు %జజూఅ% ముఖ్య నాయకులు బొడ్డు కేశవరావు గారు తాళ్లూరి ధర్మారావు గారు వీర్ల మల్లేష్ దుర్గ ప్రసాద్ దండు నాగేశ్వరరావు గారు మండే నాగేశ్వరావు గారు మండే సత్యం చింతాల నాగయ్య కుమారి నాగేశ్వరరావుదండు. సురేష్ మండే నరసింహారావు. మేకల వెంకటేష్ కుమారి నాగేశ్వరరావు పొదిల శ్రీను మదన్ సింగ్ భూక్య కృష్ణ భూక్య భీమా భూక్య శ్రీను భూక్య రాజేష్ చక్రి మోతిలాల్ గడ్డం రాజేందర్ రైతులు మరియు స్థానిక సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

## పట్టణ ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం...



**వేములవాడ సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో మండప హనుమాన్ ఆలయం వద్ద ఏర్పరచినటువంటి వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య నిర్వహకులు మాట్లాడుతూ ఈరోజు అన్నదాతగా నూకల శ్రీనివాస్ సుజాత దంపతులు అన్నదాన కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేనికింది అశోక్ కార్యనిర్వాహక అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కోశాధికారి కటుకం సత్యనారాయణ మరియు పట్టణఆర్యవైశ్య సభ్యులు మరియు మాజీ పట్టణ అధ్యక్షులు తాటికొండ రాంబాబు మరియు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ ప్రముఖ భాను ఏజెన్సీస్ అధినేత నగుబోతు రవీందర్ పోకల సంతోష్, పోకల రాజేందర్,దొంతుల శ్రీనివాస్, గంప గోపాల్,చింత నందయ్య, కోటగిరి రాము, కృష్ణమోహన్, ఏగిన రమేష్,చక్కినాల అశోక్, దెబ్బేటి శ్రీనివాస్,గజవాడ నాగరాజు,కముతాల శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## కోల్ కతా డాక్టర్ ఘటన క్రూరులను కఠినంగా శిక్షించాలి



**హసన్ పర్తి సెప్టెంబర్9(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** కోల్ కతాలోని ఆర్ జి ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఇటీవల పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిని అతి క్రూరంగా హింసించి అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని హసన్ పర్తి శాంతి మండల సమాఖ్య డిమాండ్ చేసింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని క్రొవ్వొత్తులు వెలిగించారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోని మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన శాంతి మండల సమాఖ్య 20వ వార్షిక మహాసభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన హన్మకొండ జిల్లా డిఆర్డిఎ అడిషనల్ డి ఆర్ డి ఓ సుదీర్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతీ ఇంట్లో మహిళలను లింగవివక్షత లేకుండా పెంచాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మహిళలు సంఘటితం కావాలని తెలిపారు. అదే క్రమంలో మహిళలు ఆర్థికంగా ఎదిగి, వ్యాపార,రాజకీయ రంగాలలో ముందుండాలని చూచించారు. సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు రమ్య,కార్యదర్శి అనిఫా, కోశాధికారి మాదవి,డీపీఎం లు మర్రి దాసు,మూల అనిల్,జన్ను ప్రకాష్,శ్రీకాంత్,ఏపీఎం ప్రభాకర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు దుర్గం అనురాధ,దాసరి అరుణ,సదానందం, అకౌంటెంట్ సభిత,గ్రామైక్య సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్పీకర్ వెంటనే విచారణ చేసి నిర్ణయం వెల్లడించాలి



**హన్మకొండ సెప్టెంబర్ 9(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పై స్పీకర్ విచారణ చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు.. సోమవారం హనుమకొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శాసనసభ్యులు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు ల పై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద ఉన్న పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగిందని.. సుదీర్ఘమైన చర్చల అనంతరం తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం నాలుగు వారాల లోపు ఈ పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను ఆదేశించిందని అన్నారు ... బిఆర్ ఎస్ ఇచ్చిన పిటిషన్ పై స్పీకర్ గడ్డం వెంటనే స్పందించి 4 వారాల్లోపు చర్యలు తీసుకోవాలని .. లేనిచో హైకోర్టు మళ్లీ జోక్యం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డి,నాగుర్ల వెంకన్న, కోరిక రమేష్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి కి ముస్లిం మహిళ పూజ...



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** గణపయ్య పర్వదినం హిందువులకే కాదు సర్వమతాలకు ఆదర్శమని రుజువుచేసింది ఓ ముస్లిం మహిళ. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8 వార్డు,మారుతినగర్ చెందిన ముస్లిం మహిళ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజున ఉదయం పూజలో ఆమె పాల్గొంది. దీంతో అక్కడున్న వారు ముస్లిం మహిళ పూజలో పాల్గొనడం పట్ల స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిలుస్తాయని ప్రతి ఒక్కరూ నిష్ఠతో దేవుణ్ణి పూజించాలని మహిళ తెలిపింది.